క్లుప్తంగా

300 మందికి వైద్య పరీక్షలు



టంగుటూరు వైద్య శిబిరంలో పరీక్షిస్తున్న మాదాసి వెంకయ్య, రోగులు

టంగుటూరు: మండలంలోని ఎం.నిడమానూరు గ్రామంలో స్ఫూర్తి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించగా, దాన్ని శనివారం పీడీసీసీ బ్యాంకు డాక్టర్ మాదాసి వెంకయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులతో 300 మందికి చర్మ, కంటి, ఈసీజీ తదితర రక్త పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ గౌరవ సలహాదారులు, ఆదాయపన్ను శాఖ అసిస్టెంట్ కమిషనర్ బొడ్డు వెంకటేశ్వరరావు, వైద్యులు, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

అంతర్గత సీసీరోడ్లతో గ్రామాలకు మహర్దశ

పామూరు: అంతర్గత సీసీరోడ్ల నిర్మాణంతో గ్రామాలు అభివృద్ధి పథం వైపు పయనిస్తున్నాయని వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల వెంకట సాయికిరణ్ అన్నారు. పామూరు ఎన్‌జీఓ కాలనీ 4, 5, 6 లైన్లలో రూ.12 లక్షల పంచాయతీ నిధులతో వేయనున్న రోడ్డు పనులను శనివారం ప్రారంభించారు. పామూరులో ఇప్పటికే రూ.80 లక్షలతో గడప గడపలో ఎంపిక చేసిన ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం పూర్తి చేశామన్నారు. వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు సెంట్రింగ్‌చాంద్‌బాషా, కోఆప్షన్ నాయబ్‌రసూల్, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, ఇతర నేతలు పాల్గొన్నారు.

వినియోగదారుల సమస్యలపై దృష్టి సారించాలి

వెలిగండ్ల: విద్యుత్ వినియోగదారుల సమస్యలపై దృష్టి సారించాలని జెడ్పీటీసీ సభ్యులు, విద్యుత్ అడ్వయిజరీ కమిటీ చైర్మన్ గుంటక తిరుపతిరెడ్డి అన్నారు. స్థానిక జెడ్పీటీసీ క్యాంపు కార్యాలయంలో విద్యుత్ అడ్వయిజరీ కమిటీ సమావేశం శనివారం నిర్వహించారు. గుంటక తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న పథకాల గురించి ప్రజలకు తెలియచేయాలన్నారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా తగు చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్ డీఈ నాగేశ్వరరావు, ఏఈ రసూల్, నాయకులు వై నాగూర్ యాదవ్ , పొల్లా సుబ్రహ్మణ్యం, యెలికె రమణయ్య పాల్గొన్నారు.

నేడు కంటి వైద్య శిబిరం

సింగరాయకొండ: స్థానిక ఏఆర్‌సీ అండ్ జీవీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈనెల 9వ తేదీ ఆదివారం దివంగత వైఎస్సార్ జయంతిని పురస్కరించుకుని వరికూటి మాలకొండయ్య, కోటమ్మ దంపతుల జ్ఞాపకార్థం వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికూటి అమృతపాణి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల పార్టీ ఒక ప్రకటనలో తెలిపింది. వరికూటి ఛారిటబుల్ ట్రస్ట్, పెదకాకాని శంకర కంటి ఆస్పత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థలు సంయుక్తంగా నిర్వహిస్తున్న శిబిరంలో ఉచిత కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు, శుక్లాల ఆపరేషన్లు చేస్తారన్నారు. శిబిరానికి వచ్చేవారికి భోజన వసతి కూడా కల్పిస్తామన్నారు.

నగదు కట్టించుకొని ఏజెంట్ మోసం

కనిగిరి రూరల్: నగదు కట్టించుకొని తిరిగి చెల్లించకుండా ఓ సంస్థ ఏజెంట్ మోసం చేశాడంటూ చింతలపాలెంకు చెందిన నరసింహారావు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. వివరాల్లోకి వెళితే.. మండలంలోని చిన ఇర్లపాడుకు చెందిన వ్యక్తి ఏజెంట్‌గా వ్యవహరించి సుమారు రూ.20 లక్షల వరకు కంతుల వారీగా కట్టించుకున్నట్లు తెలిసింది. అయితే ఆ నగదు చెల్లించకుండా ఇబ్బంది పెడుతున్నట్లు సమాచారం. దీనిపై ఎస్సై దాసరి ప్రసాద్‌ను వివరణ కోరగా..తనకు మౌఖికంగా తెలిపాడని, లిఖిత పూర్వకంగా ఎటువంటి ఫిర్యాదు రాలేదని పేర్కొన్నారు.



వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్



సింగరాయకొండలోని కందుకూరు రోడ్డు సెంటర్ అన్నదానం చేస్తున్న వరికూటి

ప్రజల గుండెల్లో వైఎస్సార్ సజీవం

కనిగిరి రూరల్: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి సంక్షేమ పథకాలతో నేటికి ప్రజల గుండెల్లో సజీవంగా ఉన్నారని ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ జయంతి వేడుకలను శనివారం కనిగిరిలో ఘనంగా నిర్వహించారు. స్థానిక చెక్ పోస్టు వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి, ఎమ్మెల్యే బుర్రా పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉచిత విద్యుత్ పై తొలి సంతకం చేసిన రైతు బాంధవుడు వైఎస్సార్ అని కొనియాడారు. తండ్రి ఆశయాలకనుగుణంగా ప్రజలకు సుపరిపాలన అందిస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మనమంత అండగా నిలబడాలన్నారు. అనంతరం గార్లపేట రోడ్డులోని, చింతలపాలెంలో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి, ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు రొట్టెలను పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, ఏఎంసీ సభ్యుడు పెరుగు మురళీ, వైస్ చైర్మన్ ఆర్ మాణిక్యరావు, పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు రంగనాయకులరెడ్డి, సంగు సుబ్బారెడ్డి, వైస్ ఎంపీపీ తిరుపతిరెడ్డి, సీహెచ్ సాల్మన్, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, యూత్ అధ్యక్షుడు డాక్టర్ రసూల్, జేసీఎస్ కన్వీనర్లు వేల్పుల వెంకటేశ్వర్లు, అట్లా రామచంద్రారెడ్డి, నల్లా బాల రత్తమ్మ, ఎస్‌కే జిలానీ, జానీ, కౌన్సిలర్లు తమ్మినేని సుజాత, పసుపులేటి దీప, దేవరాజ్, దాసరి మురళీ, రామన బోయిన శ్రీను, ఖాశింసా, షఫీ ఆజాద్, పులి శ్రీను, నక్కా రామకృష్ణ, పట్టణ, మండల కోఆప్షన్ సభ్యులు ఎస్‌కే రహీం, జీ లింకన్, ఖాజా, చింతం శ్రీను, సయ్యద్ రసూల్, మీరావలి, పండ్ల ఖాదర్, శ్రీహరిరెడ్డి, ఓబులేసు, పాపసాని కృష్ణారెడ్డి, ఇతర నేతలు పాల్గొన్నారు. వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. వైఎస్సార్ టీఎఫ్ రాష్ట, జిల్లా నాయకులు కొండ్రెడ్డి వెంకటరెడ్డి, కేవీ రమణారెడ్డి, కేవీ నారాయణ, వైవీ కృష్ణారెడ్డి, ఎస్‌కే షరీఫ్, సైకం కాశిరెడ్డి, ఏ రంగయ్య, వై తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను మండలంలోని తాళ్లూరు, పునుగోడు, ఎనిమిరెడ్డిపల్లె తదితర గ్రామాల్లో శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. తాళ్లూరులో పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన సభా వేదికపై మూలె మాలకొండారెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. తొలుత వైఎస్సార్ విగ్రహాలకు నివాళులర్పించి పార్టీ జెండాలను ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర నాయకుడు సానా రమణారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఎస్‌కేఆర్‌కే మానసిక వికలాంగుల కేంద్రంలో స్వీట్లు పంపిణీ చేశారు. గార్లపేటలోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు.

వెలిగండ్ల: ప్రజల గుండెల్లో మహానేత చిరస్థాయిగా నిలిచిపోతారని జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలో వెలిగండ్ల, అగ్రహారం, రామలింగాపురం, ఇమ్మడిచెరువు, వెదుళ్లచెరువు, గుడిపాటిపల్లి, కొట్టాలపల్లి, కొత్తనరసింహాపురం, మొగళ్లూరు గ్రామాల్లో వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు. వెలిగండ్లలో సచివాలయ మండల కన్వీనర్ పొల్లా సుబ్రహ్మణ్యం ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్ చేశారు. అరెకటిక కార్పొరేషన్ చైర్మెన్ దాదా లక్ష్మీకుమారి, మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, సర్పంచ్ టి.సురేష్‌బాబు, కోఆప్షన్ సభ్యులు హమీద్, పీఏసీఎస్ చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు, నాయకులు వై నాగూర్‌యాదవ్, యెలికె రమణయ్య, మారం వెంకటేశ్వరరెడ్డి, రామన భాస్కర్‌రెడ్డి, యెలికె నారాయణ, కె వెంకట్రామయ్య, ఆకుల రాజ్‌కుమార్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పామూరు: అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ప్రతి గుండెలోనూ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్సార్ ఉన్నారని ఎంపీపీ గంగసాని లక్ష్మి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డిలు అన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి, రైతుదినోత్సవం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో కేక్ కోసి పంచిపెట్టారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లూరి రామిరెడ్డి, వైస్ ఎంపీపీ ఏసురత్నం, కో ఆప్షన్ నాయబ్‌రసూల్, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల సాయికిరణ్, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, పార్టీ పట్టణ అధ్యక్షుడు చాంద్‌బాషా, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, మందిరెడ్డి రామసుబ్బారెడ్డి, చెనికల శ్రీనివాసులు, ఖాదర్‌బాషా, చల్లా సుబ్బారావు, బద్దిపూడి మార్కు, గుర్రం వెంకటేశ్వర్లు, గోవిందయ్య, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పీసీపల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక వైఎస్సార్ భవన్‌లోని వైఎస్సార్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పెదయిర్లపాడులో, వెంగళాయపల్లి ఎస్సీ కాలనీలో ప్రజల మధ్య కేక్‌కట్ చేసి వైఎస్సార్‌కు నివాళులర్పించారు. పార్టీ కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి, ఎంపీపీ అత్యాల జపన్య, మాజీ ఎంపీపీ బత్తుల అంజయ్య, సర్పంచ్ మరియమ్మ, సింగిల్ విండో అధ్యక్షుడు పోలు జయరామిరెడ్డి, మేకల మాల్యాద్రి, సచివాలయాల అధ్యక్షుడు శీలం సుదర్శనం, గుర్రం మాలి, వై మోహన్‌రెడ్డి, భాస్కర్, ఓబులరెడ్డి, మోహన్, నాగేశ్వరరావు, యూత్ అధ్యక్షుడు మేకల మాల్యాద్రి, నాయకులు పాల్గొన్నారు. వైఎస్సార్ భవన్‌లో రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెర్వు సత్యనారాయణరెడ్డి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు చీరలు పంపిణీ చేశారు. పిల్లివారిపల్లెలో కేక్ కట్ చేశారు.

సీఎస్‌పురం(పీసీపల్లి): దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేదల పక్షపాతి అని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ కావలి నియోజకవర్గ పరిశీలకుడు కదిరి బాబురావు అన్నారు. వైఎస్సార్ జయంతిని పురస్కరించుకొని కోవిలంపాడులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. కదిరి బాబూరావు మాట్లాడుతూ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల గుండెల్లో నిలిచిపోయారన్నారు. ఎంపీటీసీ గోను సరస్వతి వెంకటేశ్వర రెడ్డి, మాజీ ఎంపీటీసీ మునగల వెంకట నారాయణరెడ్డి, గోను చంద్రశేఖర్, జిల్లా సంయుక్త కార్యదర్శి పాలకొల్లు వెంకటేశ్వర్‌రెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, వైఎస్సార్ టీయూసీ జిల్లా అధ్యక్షుడు మేకల బాలు, యూత్ అధ్యక్షుడు అటేలయ్య, పాల్గొన్నారు.



వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ సత్యన్నారాయణరెడ్డి

హనుమంతునిపాడు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెర్వు సత్యనారాయణరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, జెడ్పీటీసీ దద్దాల నారాయణ, యూత్ అధ్యక్షుడు దాసరిపల్లి సర్పంచ్ భవనం క్రిష్ణారెడ్డి, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు వేశపోగు గురుప్రసాదు వైఎస్సార్ విగ్రహానికి క్షీరాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహమ్మదాపురం, గాయంవారిపల్లి, హాజీపురం, లింగంగుంట్ల, హనుమంతాపురం. పెద్దగొల్లపల్లి, వేములపాడు గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు క్షీరాభిషేకాలు చేశారు. రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. రైతు పొదుపు గ్రూపుల సభ్యుల చైర్మన్ జి. వెంకటేశ్వర్‌రెడ్డి, మండల రైతు సంఘ అధ్యక్షుడు శ్యామల సాంబిరెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు వేశపోగు గురుప్రసాదు, ఎంపీటీసీలు, సర్పంచులు, ఇతర నేతలు పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా ఏపీ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యన్నారాయణరెడ్డి ఆధ్వర్యంలో సుమారు 3 వేల మంది పేదలకు, వృద్ధులకు శనివారం చీరలు పంపిణీ చేశారు. తొలుత చెక్ పోస్టు వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు నివాళులర్పించి, భారీ కేక్‌ను కట్ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతల చెరువు సత్యన్నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం పొందిన దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి చిరస్మరణీయుడని కీర్తించారు. ఏఎంసీ చైర్మన్ వైఎం సరితా ప్రసాద్ రెడ్డి, జెడ్పీటీసీ దద్దాల నారాయణ యాదవ్, జెడ్పీటీసీ మాజీ సభ్యులు వైఎం ప్రసాద్‌రెడ్డి, మూలె గోపాల్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు రవీంద్రారెడ్డి, వీరంరెడ్డి బహ్మారెడ్డి, సత్యంరెడ్డి, పి.రవీంద్ర, ఏ సుబ్బారెడ్డి, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, ఎం ఆదిరెడ్డి, మారం వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు. వృద్ధాశ్రమంలో వృద్ధులు, అనాథలకు చీరలు, పండ్లు పంపిణీ చేశారు. స్థానిక ఏఎంసీ కార్యాలయంలో రైతు దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. తొలుత వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఏఎంసీ చైర్మన్ వైఎం సరితా ప్రసాద్‌రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏపీ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతల చెరువు సత్యన్నారాయణరెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు వైఎం ప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ దద్దాల నారాయణ యాదవ్, డైరక్టర్ దద్దాల రాములు, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వెలిగండ్లలో కేక్ కట్ చేస్తున్న జెడ్పీటీసీ తిరుపతిరెడ్డి, నేతలు



పీసీపల్లిలో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు



పామూరులో కేక్‌కోస్తున్న ఎంపీపీ, హుసేన్‌రెడ్డి, నేతలు



సీఎస్‌పురంలో కేక్ కట్ చేస్తున్న కదిరి బాబూరావు



హనుమంతునిపాడులో కేక్ కట్ చేస్తున్న మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, ఇతర నేతలు



ఏఎంసీ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న వైఎం సరితారెడ్డి తదితరులు

పేదలు కొలిచే దేవుడు వైఎస్సార్

● నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు

సింగరాయకొండ: పేద, బడుగు వర్గాలు కొలిచే దేవుడు వైఎస్ రాజశేఖరరెడ్డి అని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు కొనియాడారు. స్థానిక కందుకూరు రోడ్డు సెంటర్‌లో శనివారం వైఎస్సార్ జయంతి వేడుకల్లో వరికూటి పాల్గొన్నారు. వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించి కేక్ కట్ చేసి అన్నదానం ప్రారంభించారు. పార్టీ ప్రధాన కార్యదర్శి యన్నాబత్తిన చిన్నా, పార్టీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు, మండల జేసీఎస్ కన్వీనర్ తన్నీరు సుబ్బారావు, వైస్ ఎంపీపీ ఎస్ రవికుమార్‌రెడ్డి, షేక్ సలీం, షేక్ సలీం బాషా, పఠాన్ రియాజ్ పాల్గొన్నారు. సుందర్‌నగర్‌లో పార్టీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి, శానంపూడిలో పార్టీ నాయకులు మాదాల శంకర్, పంతగాని నరశింహారావు, మాదాల నారాయణ, రావినూతల అంకయ్య, దత్తు, బింగినపల్లిలో సర్పంచ్ జెట్టి విజయలక్ష్మి, రాజు రవి, ఊళ్లపాలెంలో సర్పంచ్ పాకనాటి అనసూర్యమ్మ, పాకనాటి సుబ్బారెడ్డి, పివి రెడ్డి, పురిణి దేవ, కలికివాయలో సర్పంచ్ చిడిపూడి వెంకటరత్నం, గౌరవరపు నాగేశ్వరరరెడ్డి, మూలగుంటపాడు, పాకలలో వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు.

పేదల పాలిట పెన్నిధి వైఎస్ఆర్

జరుగుమల్లి(సింగరాయకొండ): పేదల పాలిటి పెన్నిధి వైఎస్ రాజశేఖరరెడ్డి అని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు అన్నారు. జరుగుమల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో వైఎస్సార్ జయంతి వేడుకలు జరగగా వరికూటి జరుగుమల్లి, పచ్చవ, వర్ధినేని పాలెంలో జరిగిన జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. కేక్ కట్ చేసి పేదలకు అన్నదానం చేశారు. మండల జేసీఎస్ తాటికొండ రామచంద్రరావు, నందనవనం సొసైటీ అధ్యక్షుడు కే మధుసూదనరావు, కుండా చెంచురెడ్డి, చుండి సురేష్, పల్లా అనూరాధ, దుంపా అనిల్‌కుమార్ రెడ్డి, దగ్గుబాటి కృష్ణారెడ్డి, తానికొండ బ్రహ్మయ్య, తాటికొండ కోటేశ్వరరావు, గాలి శ్రీను, కృష్ణ, భాస్కర్, బత్తిన మనోహర్, బద్రి పాల్గొన్నారు.



జరుగుమల్లి మండల కేంద్రంలో వైఎస్సార్ జయంతి వేడుకలలో పాల్గొన్న వరికూటి

మద్దిపూడి: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74 వ జయంతి వేడుకలు మండలంలోని పలు గ్రామాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. మద్దిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్‌లోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్‌కట్ చేసి పంపిణీ చేశారు. అలాగే రాజుపాలెం గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బీవీ భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేశారు. కాకర్ల గ్రామంలో మాజీ సొసైటీ అధ్యక్షుడు మొల్లల శివరామిరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తంగెళ్ల గ్రామంలో బస్టాండ్ సెంటర్లోని వైఎస్సార్ విగ్రహం వద్ద ఎస్‌కే గఫూర్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరుపుకున్నారు. వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు బోద రమణారెడ్డి, సర్పంచ్ కే భాస్కర్, ఇనుకొల్లు సుబ్బారెడ్డి, ఐ మాదిరెడ్డి, మాచేపల్లి నాగయ్య, ఇనుకొల్లు శ్రీనివాసరెడ్డి, అలికేపల్లి కోటేశ్వరరావు, మాచేపల్లి హనుమంతరావు, పీ సంజీవరెడ్డి, వనిపెంట మల్లికార్జునరెడ్డి, కొమరా రమణయ్య, గొంటు శివారెడ్డి, మద్దిపూడి శ్రీనివాసులు, ముసలయ్య, శివయ్య, బీ నర్సింహారావు పాల్గొన్నారు.

రైతు పక్షపాతి వైఎస్ రాజశేఖర్ రెడ్డి

టంగుటూరు: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి రైతు పక్షపాతి అని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు అన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా పార్టీ కార్యాలయంలో, బొమ్మల సెంటర్లో, మండలంలోని అన్ని గ్రామాల్లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మండల పార్టీ అధ్యక్షుడు సూదనగుంట శ్రీహరిరావు, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు, రాష్ట్ర ఎంబీసీ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, కొండపి ఏఎంసీ డైరెక్టర్లు టంగుటూరు రామకృష్ణ, కొమ్ము సురేంద్ర, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.




పొన్నలూరులో నివాళులర్పిస్తున్న నాయకులు



కొండపిలో వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పొన్నలూరు: మండలంలోని అన్ని గ్రామాల్లో వైఎస్సార్ జయంతి వేడుకలను వైఎస్సార్‌సీపీ నాయకులు, ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. పొన్నలూరులో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్‌చేసి స్వీట్లు పంచారు. కార్యక్రమంలో ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు, జేసీఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, పల్లపోలు బాలకోటిరెడ్డి, మన్నెం రవణయ్య, దాసరి రవి, పెరుగు కోటేశ్వరరావు, కాటూరి రంగయ్య, అనుమోలు ప్రసాద్, ముప్పా కోటేశ్వరరావు, నవులూరి మధు, కుర్రా శ్రీను, కల్లూరి మాలకొండయ్య, గొల్లపూడి రవణయ్య పాల్గొన్నారు.

కొండపి: మండలంలోని వివిధ గ్రామాల్లో దివంగత నేత మాజీ సీఎం వైఎస్సార్ 74వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మండల కార్యాలయం ముందు ఉన్న వైఎస్సార్ విగ్రహానికి మండల జేసీఎస్ కన్వీనర్ గొట్టిపాటి మురళి ఆధ్వర్యంలో పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యకర్తలు, ప్రజలు రాజన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకుని మిఠాయిలు పంచుకున్నారు.



టంగుటూరులో కేక్ కట్ చేస్తున్న వరికూటి, నాయకులు



సుందర్‌నగర్‌లో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న పార్టీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి



మద్దిపూడి బస్టాండ్ సెంటర్లో కేక్‌కట్ చేస్తున్న ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు

సాక్షి

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

99122 25431

కందుకూరు డివిజన్

90102 24456

Office mail : sakshiongads@gmail.com

KIMS HOSPITALS కిమ్స్ పారామెడికల్ స్కూల్

(Recognised by Govt. of A.P. & Director of Medical Education)

అప్లికేషన్లకు చివరి తేది: 24-07-2023

పారామెడికల్ కోర్సులకు 2023-2024 బ్యాచ్ అడ్మిషన్లు జరుగుచున్నవి

పారామెడికల్ కోర్సులు

Limited Seats... Enroll Now !!

- డిప్లొమా ఇన్ అనస్థీషియా టెక్నీషియన్ కోర్స్
- డిప్లొమా ఇన్ మెడికల్ ఇమేజింగ్ టెక్నాలజీ
- డిప్లొమా ఇన్ మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ
- డిప్లొమా ఇన్ కార్డియాలజీ టెక్నీషియన్
- డిప్లొమా ఇన్ క్యాథ్ ల్యాబ్ టెక్నీషియన్
- డిప్లొమా ఇన్ పర్ఫ్యూజన్ టెక్నాలజీ
- డిప్లొమా ఇన్ రెస్పిరేటరీ థెరపీ
- డిప్లొమా ఇన్ డయాలసిస్ టెక్నాలజీ
- డిప్లొమా ఇన్ ఆప్టోమెట్రీ టెక్నీషియన్ కోర్స్
- డిప్లొమా ఇన్ ఆర్థోపెడిక్ అసిస్టెంట్ కోర్స్
- డిప్లొమా ఇన్ ఆడియోమెట్రీ టెక్నీషియన్ కోర్స్

- ఇంటర్ Bi.P.C., M.P.C మరియు ఇతర గ్రూపులు, పాసైన విద్యార్థులు చేరవచ్చును.
- ప్రతి కోర్సు కాల వ్యవధి 2 సం.లు మాత్రమే.
- సూపర్ స్పెషలిస్ట్ డాక్టర్ల పర్యవేక్షణ.
- ప్రభుత్వ లేక కార్పొరేట్ ఆసుపత్రులలో మంచి ఉద్యోగ అవకాశాలు.
- అర్హులైన S.C / S.T / B.C విద్యార్థులకు ప్రభుత్వ స్కాలర్‌షిప్‌లు.
- రియల్‌టైమ్ ఎక్స్‌పీరియన్స్.

మరిన్ని వివరములకు సంప్రదించండి

92464 83425 / 9494941419 / 82474 47365

Email: ong.paramedical@kimshospitals.com

Union Bank of India యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

మార్టూరు బ్రాంచ్, ఫోన్: 08404-271280

ఇ-మెయిల్ : ubin0813877@unionbankofindia.bank

స్వాధీనతా ప్రకటన రూల్ 8(1) (స్థిరాస్తి కొరకు)

[illegible] సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) క్రింద [illegible] సెక్షన్ 13(12) క్రింద [illegible] 1) మెస్సర్స్ చిన్మయి గ్రానైట్ ఎక్స్‌పోర్ట్స్ [illegible] ఆంధ్రప్రదేశ్-523301 [illegible] రూ.53,58,418.18 పై [illegible] తేది.15.03.2023 న డిమాండ్ నోటీసు జారీచేయడమైనది.

[illegible] సెక్షన్ 13(4) క్రింద [illegible] తేది.08.07.2023 న స్వాధీనం చేసుకొన్నారు [illegible]

[illegible] రూ.53,58,418.18 పై [illegible] యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మార్టూరు బ్రాంచ్ వారి చార్జికి లోబడి ఉంటాయి.

[illegible] సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) లోని నిబంధనలు గమనించగలరు.

స్థిరాస్తుల యొక్క వివరములు

[illegible]

తేది : 08.07.2023 సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,

ప్రదేశం : మార్టూరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మార్టూరు బ్రాంచ్